

మహిళల అభ్యున్నతికి కృషి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.

- 8లో..



ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం జగన్

మహిళల ఆర్థిక, సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు.

- IIలో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం 34/23

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ జిల్లా కమిటీ ఏర్పాటు

ఒంగోలు అర్బన్: స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘ నూతన కమిటీని రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నూతన కమిటీలో అధ్యక్షునిగా మోదుకూరి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉడుముల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా రాజమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్త సుమన్, కార్యదర్శులుగా వెంకటాద్రి, ఖాజ మోహిద్దీన్, జాయింట్ సెక్రటరీగా సీహెచ్ మల్లికార్జునరావు, కోశాధికారి సోమిశెట్టి శ్రీనివాసులు ఎంపికయ్యారు. దీనిలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు దివి లీలా, జిల్లాలోని డీలర్లు హాజరయ్యారు.

ఉమ్మడి ప్రకాశం వ్యవసాయ విస్తరణాధికారుల కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడిగా రమణయ్య, కార్యదర్శి ప్రసాద్



నూతన సభ్యులు అభినందిస్తున్న సంఘ నాయకులు

ఒంగోలు సెంట్రల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ ఎన్నికల అధికారిగా, రాష్ట్ర కోశాధికారి షేక్ సుభాణీ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గుంటూరు జిల్లా అధ్యక్షుడు సురేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. పలు సమస్యలపై చర్చించారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా కే రమణయ్య, జిల్లా కార్యదర్శిగా జీ శివగంగా ప్రసాద్, జిల్లా కోశాధికారిగా ఎం.మహీధర్ బాబు, కార్యవర్గ సభ్యులుగా వెంకట స్వామి, కేవీ సుబ్బారెడ్డి, ఎస్ వెంకటరావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా విజయసారథిరావు, సీహెచ్ ఎస్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా కోటేశ్వరరావు, షభాన, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా షేక్ షారుక్, ఎం.హేమంత్ కుమార్, రాష్ట్ర సంఘం సభ్యులుగా శ్రీనివాస రావు, ఎం గోపి క్రిష్ణ పాల్గొన్నారు.

కులగణన సర్వే

పారదర్శకంగా..భద్రంగా..

ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులను అధ్యయనం చేయడం ద్వారా మరింత మెరుగ్గా సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే జిల్లాలో జోరుగా సాగుతోంది. ఈ సర్వేను జిల్లా యంత్రాంగం పూర్తి పారదర్శకంగా చేపట్టింది. వివరాలు గోప్యంగా ఉండేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంది. ఇప్పటి వరకూ 92 శాతం పూర్తి చేసింది. ప్రభుత్వం ఇచ్చిన గడువు మేరకు 12వ తేదీ నాటికి సర్వే పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.

- ఇంటింటికీ వలంటీర్లు
- ప్రత్యేక యాప్‌లోకి వివరాల సేకరణ
- జిల్లాలో గృహాలు 7,75,115
- ప్రజలు : 22,53,853
- జిల్లాలో శనివారానికి 92 శాతం పూర్తి
- వంద శాతం పూర్తికి చర్యలు

పొదిలి రూరల్: జిల్లాలో కులగణన వంద శాతం పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం ఈనెల పదో తేదీ నాటికి 92 శాతం పూర్తయింది. గత నెల 19వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ ప్రక్రియ ప్రారంభించి పారదర్శకంగా నిర్వహించేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంది. సచివాలయ ఉద్యోగులకు, వలంటీర్లకు అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చారు. వారు సేకరించిన వివరాలు బహిర్గతం కాకుండా అత్యంత జాగ్రత్తగా సర్వే చేసేలా చర్యలు చేపట్టారు.

తొలుత గ్రామ, వార్డు వలంటీర్లు తమకిచ్చిన సీఎఫ్ఎంఎస్ లాగిన్ ద్వారా యాప్‌లో సమాచారాన్ని నిక్షిప్తం చేశారు. ఆ తర్వాత ఇంటింటికీ వెళ్లినప్పుడు కుటుంబ ప్రాథమిక వివరాలు, జిల్లా పేరు, మండలం, వార్డు, ఇంటి నంబర్ వంటి వివరాలు సేకరించారు. ఆ తర్వాత కుటుంబ పెద్ద పేరు, ఆధార్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, రేషన్ కార్డు, ఇతర వివరాలను సేకరించారు. ఆ తర్వాత కులం, ఉపకులం, మతం, వృత్తి, పంట భూమి, నివాస భూమి తదితర వివరాలు సేకరించారు. ఆ వివరాలను ప్రత్యేక యాప్‌లో పొందుపరిచారు. వలంటీర్లు సేకరించిన సమాచారం సచివాలయ సిబ్బందికి చేరుకుంది. వారు మొత్తం వివరాలను క్రాస్ చెక్ చేస్తున్నారు. శనివారం నాటి జిల్లా వ్యాప్తంగా 92 శాతం సర్వే పూర్తయింది. మిగిలిన 8 శాతం పూర్తి చేసే దిశగా వలంటీర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు ప్రయత్నిస్తున్నారు. వాస్తవంగా ఈ నెల 4వ తేదీ నాటికి కులగణన పూర్తి కావాల్సి ఉండగా, 12వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచింది.

జిల్లాలో 7,08,342 ఇళ్లలో సర్వే పూర్తి

జిల్లా అధికారుల పర్యవేక్షణలో మొత్తం 717 సచివాలయాలను 12,442 క్లస్టర్లు గా విభజించారు. జిల్లా వ్యాప్తంగా 7,75,115 గృహాలు ఉండగా 22,53,853 మంది జనాభా ఉన్నారు. వాటిలో ఇప్పటికి 7,08,342 గృహాల్లో సర్వే చేశారు. 19,66,509 మందికి సంబంధించి కులగణన సర్వే పూర్తి చేశారు. క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడం, ఇళ్లకు తాళాలు వేసి పోవడంతో 66,773 గృహాలకు సంబంధించి 2,87,343 మందికి చెందిన వివరాలు సేకరించాల్సి ఉంది. వీరి కోసం ఇప్పటికే వలంటీర్లు, సచివాలయం సిబ్బంది ఆరా తీస్తున్నారు. సిబ్బంది నూరు శాతం లక్ష్యంగా పనిచేస్తున్నారు.



పొదిలి మండలం ఏలూరులో కులగణన సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

మండలం	సర్వే పూర్తయిన గృహాలు	సర్వే పూర్తయిన సభ్యులు	శాతం
దోర్నాల	13,909	40,521	94.52
మార్కాపురం పట్టణం	20,735	63,117	91.99
ఒంగోలు నగరం	75,956	2,06,697	89.31
గిద్దలూరు పట్టణం	11,722	33,835	91.06
చీమకుర్తి పట్టణం	8,648	24,937	88.44
కనిగిరి పట్టణం	13,696	39,130	91.39
వైపాలెం	19,491	56,799	91.15
పుల్లలచెరువు	17,467	50,853	90.95
త్రిపురాంతకం	18,296	53,990	90.24
పెద్దారవీడు	13,754	40,884	93.41
దొనకొండ	14,079	42,685	92.83
కురిచేడు	12,223	34,550	92.40
ముండ్లమూరు	16,835	47,147	90.35
దర్శి	26,377	74,951	91.91
మార్కాపురం	16,838	48,476	94.26
అర్ధవీడు	11,903	33,103	94.95
కంభం	5,196	42,886	92.70
తర్లుపాడు	9,766	27,204	89.36
కొనకనమిట్ల	14,629	40,648	90.62
పొదిలి	20,004	55,570	90.95
తాళ్ళూరు	14,286	40,991	91.77
ఎన్‌జీపాడు	22,584	55,330	91.90
మద్దిపాడు	16,671	44,724	93.00
చీమకుర్తి	14,919	40,513	90.30
మర్రిపూడి	12,665	33,783	90.37
హెచ్‌ఎంపాడు	8,447	23,600	91.11
బేస్తవారిపేట	16,787	47,816	94.89
రాచర్ల	11,823	31,942	93.63
గిద్దలూరు	15,743	43,158	91.20
కొమరోలు	13,319	36,671	93.30
వెలిగండ్ల	10,230	28,469	90.88
కనిగిరి	14,935	42,958	93.46
కొండపి	14,147	36,659	90.42
ఎస్ఎన్‌పాడు	15,157	41,694	92.56
ఒంగోలు	8,415	21,313	94.00
కొత్తపట్నం	17,518	46,203	90.96
టంగుటూరు	20,323	51,377	89.25
జరుగుమల్లి	13,737	36,122	93.49
పొన్నలూరు	12,896	35,258	90.94
పీసీపల్లి	10,263	28,894	90.46
సీఎస్‌పురం	12,056	33,671	88.00
పామూరు	18,864	53,092	91.92
సింగరాయకొండ	21,033	54,288	89.52
మొత్తం	7,08,342	19,66,509	91.40

ఎన్నికల విధులకు బృందాలను నియమించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా



వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు

ఒంగోలు అర్బన్: ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు ప్రత్యేక ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీవీటీ, వీఎస్‌టీ, ఎంసీసీ, హోమ్ ఓటింగ్ బృందాలను త్వరగా నియమించాలని, నియమించిన వారికి ఈ నెలాఖరు లోపు అవసరమైన శిక్షణలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనా సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం చేపట్టాల్సిన చర్యలు, ఏర్పాట్లపై శనివారం కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్‌ఓ శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులు హాజరయ్యారు. దీనిలో సీఈఓ మాట్లాడుతూ గత నెలలో ప్రచురించిన ఓటర్ల తుది జాబితా అనంతరం వచ్చిన క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్‌నెట్ సదుపాయం అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాల సమీపంలో ఏపీ ఫైబర్ నెట్ నుంచి కనెక్షన్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. యర్రగొండపాలెంలోని పాలుట్ల, చెంచు కాలనీలకు బస్సు వెళ్లే అవకాశం లేనందున కమాండర్ జీపుల్లో పోలింగ్ పార్టీలను తరలిస్తామని సీఈఓకు తెలిపారు. దీనిలో ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, జాన్‌ఇర్విన్, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష పూర్తి

ఒంగోలు: ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయ సమితి 2024–25 విద్యా సంవత్సరానికి 9, 11 తరగతుల్లో ఖాళీలు భర్తీ చేసేందుకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం గం.1.30 వరకు పరీక్ష జరిగింది. 9వ తరగతి ప్రవేశ పరీక్షకు 727 మంది దరఖాస్తు చేసుకోగా 498 మంది హాజరయ్యారు. 11వ తరగతి ప్రవేశ పరీక్షకు 604 మంది దరఖాస్తు చేసుకోగా 409 మంది హాజరయ్యారని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి తెలిపారు.

కొండపిని అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటమే తన లక్ష్యమని, తాను జగనన్న వదిలిన బాణమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ మండలంలోని పాకల గ్రామంలో శనివారం 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, ప్రజలతో సమావేశాలు, స్పందన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీకి మంచిపట్టు ఉందన్నారు. దీనికి తోడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసిన పలు సంక్షేమ పథకాల ద్వారా కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారు లబ్ధిపొందారని, వారందరూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో వైఎస్సార్ సీపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందంటూ టీడీపీ వారు అసత్య ప్రచారాలు చేస్తూ టీడీపీ వారికి కండువాలు కప్పి వైఎస్సార్ సీపీ నుంచి భారీగా టీడీపీలో చేరుతున్నారని ప్రచారం చేసుకుంటున్నారని, ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ వారు ఎన్ని కుతంత్రాలు పన్నినా వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన సుమారు రెండు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి పనులు చేశానని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ మౌలిక పథకాలు అందించటమే లక్ష్యంగా పని చేయటమే తన కర్తవ్యమని అన్నారు. తాను సింగరాయకొండలోనే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేశానని.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావచ్చని, తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని వివరించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పాకల గ్రామ సచివాలయం-1 భవనాన్ని మంత్రి సురేష్ ప్రారంభించారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్ లో వైఎస్సార్, డాక్టర్ కోటారెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత విష్ణు ఆలయంలో ప్రత్యేక పూజలు, దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార ప్రాంతాలైన చెల్లెమ్మగారి పట్టపుపాలెం, పోతయ్యగారి పట్టపుపాలెం, క్రాంతినగర్, శాంతినగర్, పల్లెపాలెం, అరుంధతినగర్, అంబేడ్కర్ నగర్ కాలనీల్లో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని పరిష్కరించారు. మంత్రి సురేష్ వెంట పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, గోళ్లమూడి సుందరరామిరెడ్డి, భాస్కరరెడ్డి, పాలెపు మాధవరావు, గొల్లపోతు గోవర్ధన్, ఈతముక్కల మాధవరావు, ప్రళయకావేరి రోశయ్య, నాయుడు రవి, వాయిల పున్నయ్య, వాయిల తిరుపాలు, బుర్ల భాస్కరరెడ్డి, దామతోటి శ్రీనివాసులు, వాయిల తాతయ్య, వాయిల బుజ్జమ్మ, షేక్ పర్వీన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రిపూడి-పాకల గ్రామ సచివాలయం-1 భవనం ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్

సచివాలయాలతో పారదర్శకంగా సేవలు

- రూ.3.10 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం
- సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్‌సెంటర్‌లను ప్రారంభించిన మంత్రి మేరుగు, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: చీమకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. తొర్రగుడిపాడు, పల్లామల్లి, బండ్లమూడి, నాయుడుపాలెం గ్రామాల్లో రూ.3.10 కోట్ల విలువైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య భవనాలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. వాటితో పాటు తొర్రగుడిపాడు గ్రామంలో రూ.50 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను మంత్రి మేరుగు నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి నాగార్జున మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు వారి గ్రామాల్లోనే సేవలను పారదర్శకంగా అందించే అవకాశం కలిగిందన్నారు. మండల కేంద్రంలోని కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగకుండా స్వగ్రామాల్లోనే సేవలను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా అందించేందుకు సచివాలయ వ్యవస్థ దోహదపడుతోందన్నారు. ఇప్పుడున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న మంత్రి మేరుగు నాగార్జునను మంచి మెజారిటీతో గెలిపించాలని స్థానిక గ్రామాల్లోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ కన్వీనర్లు పమిడి వెంకటేశ్వర్లు, క్రిష్టిపాటి శేఖరరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

బాలినేని చేసిన మేలు మరవలేం

- బాలినేని సహకారంతోనే ఆర్యవైశ్య ఆరామక్షేత్రం నిర్మాణం
- వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యులంతా ఆయనకు ఓటేసి గెలిపించి రుణం తీర్చుకోవాలి
- రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ పిలుపు
- నేడు ఆర్యవైశ్య ఆరామక్షేత్రం ప్రారంభం
- ఎమ్మెల్యే బాలినేనిని సన్మానించనున్న బాపూజీ గోసంరక్షణ సంఘం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుప్పం ప్రసాద్, ఆర్యవైశ్య నాయకులు

ఒంగోలు టౌన్: 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో ఒంగోలు నగరంలో ఆర్యవైశ్య ఆరామక్షేత్రాన్ని నిర్మించుకోగలిగామని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ తెలిపారు. స్థానిక గోరంట్ల మల్టీప్లెక్స్ రోడ్డులో రూ.5 కోట్ల విలువ చేసే 75 గదుల స్థలాన్ని కేటాయించడమే కాకుండా ఏళ్ల తరబడి వివాదంలో ఉన్న గోశాల సమస్యను పరిష్కరించి ఆర్యవైశ్యులకు అప్పగించిన బాలినేనిని ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య ఆరామక్షేత్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కుప్పం ప్రసాద్ మాట్లాడారు. ఒంగోలులో ఎంతో మంది నిరుపేద, మధ్యతరగతి ఆర్యవైశ్యులు అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. వారి ఇళ్లలో ఎవరైనా చనిపోయినప్పుడు మృతదేహాన్ని ఇంటి వద్దకు తెచ్చుకునేందుకు యజమానులు అంగీకరించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి ఆరామక్షేత్రం కోసం స్థలం కేటాయిస్తానని మాట ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారమే గోరంట్ల సినిమా హాలు రోడ్డులో ఆరామక్షేత్రానికి స్థలం కేటాయించారని వివరించారు. పలువురు దాతల సహకారంతో సుమారు 2 కోట్ల రుపాయల ఖర్చుతో సకల సౌకర్యాలతో ఆరామక్షేత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. కేవలం 11 నెలల స్వల్ప వ్యవధిలో 100 ఏళ్లు నిలిచి ఉండేలా ఆరామక్షేత్రాన్ని నిర్మించిన కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్యులంటే బాలినేనికి ఎంత అభిమానమో మరోసారి తేటతెల్లం చేశారన్నారు. ఎమ్మెల్యేగా 5 సార్లు గెలిచి రెండు సార్లు మంత్రిగా పనిచేసిన బాలినేని హయాంలో ఆర్యవైశ్యుల వ్యాపారాలపై ఎలాంటి దాడులు జరగకుండా అండగా నిలిచారని తెలిపారు. రానున్న ఎన్నికలలో ఆయనను గెలిపించి రుణం తీర్చుకోవాలని ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం బాలినేని చేతుల మీదుగా ఆరామక్షేత్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే, సాయంత్రం గోశాలలో బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రణీత్‌రెడ్డిలను గోశాల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యులంతా తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. త్వరలో బాలినేని సొంత నిధులతో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఆరామక్షేత్రంలో మొత్తం 4 పెద్ద గదులు ఉన్నాయని, అందులో 6 నుంచి 8 మృతదేహాలను ఉంచే వీలుందని కమిటీ అధ్యక్షుడు మునగా శ్రీనివాసరావు తెలిపారు. విదేశాలలో ఉన్న కుటుంబ సభ్యులు వచ్చేంత వరకు కూడా మృతదేహాన్ని భద్రంగా ఉంచేందుకు ఫ్రీజర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఒకే దఫా నలుగురిని ఉంచేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని రకాల ఆధునిక సౌకర్యాలతో ఆరామక్షేత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో తడపర్తి వాసు, తాతా మధుసూదనరావు, పడుచూరి రామస్వామి, అమరా శ్రీనివాసరావు, ఆర్ఎస్ శ్రీనివాసరావు, గోనుగుంట్ల మధుసూదనరావు, కారంశెట్టి కిరణ్, దేవతు వినోద్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి




త్రిపురాంతకంలో ఆసరా నగదు చెక్కు అందజేస్తున్న ఇన్‌చార్జి చంద్రశేఖర్, ఎంపీపీ తదితరులు

త్రిపురాంతకం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేశారని అందుకే నేడు రాష్ట్రంలో వారు వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలుస్తున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. త్రిపురాంతకం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మధ్యవర్తి ప్రమేయం, కమిటీల పాత్రలేకుండా నేరుగా సహాయం చేసేలా చర్యలు చేపట్టారన్నారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తెచ్చినట్లు చెప్పారు. అదేవిధంగా దిశ, మహిళా పోలీస్ వంటి వాటిని అందుబాటులోకి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని చెప్పారు. వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి గడప వద్దనే సేవలందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గతంలో బాబొస్తే జాబొస్తుందని డబ్బాలు కొట్టుకున్నారని.. అయితే నేడు లక్షలాది ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనన్నారు. గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలు వంటి నూతన వ్యవస్థలు ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి చివరిలో అక్కా చెల్లమ్మలకు పసుపు, కుంకుమ కింద పదివేలు ఇస్తే వారు కాదని.. జగనన్నను ముఖ్యమంత్రిని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఏ పథకం రావాలన్నా కార్యాలయాల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేది కానీ ఏఒక్కరితో పనిలేకుండానే ముఖ్యమంత్రి నేరుగా సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. పచ్చ పత్రికలకు, ప్రతిపక్షాలకు అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళాభివృద్ధి ద్వారా కుటుంబాలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి జరిగినట్లు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొనుగోలు శక్తి పెరిగిందని, కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ ఇచ్చే నివేదికల ప్రకారం రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉందని పేర్కొన్నారు. తాను చిన్న కుటుంబం నుంచి వచ్చానని.. తన తల్లి కష్టపడి చదివించి ఇంత వాడిని చేసిందని.. అలాంటి కష్టం ఈతల్లులందరికీ రాకుండా ప్రభుత్వం ఆదుకుందన్నారు. నియోజకవర్గంలో ఏరియా ఆసుపత్రి, డిగ్రీ కళాశాల, వెలుగొండ ప్రాజెక్టు వంటివి అభివృద్ధికి నిదర్శనమని వివరించారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేస్తామని మహిళలు ముక్తకంఠంతో జైజగన్ అంటూ నినదించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య యాదవ్, ఆలయాల ట్రస్ట్‌బోర్డు నూతన చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, పార్టీ నాయకులు రంగబాబు, సరళ, సుబ్బమ్మ, రిబకమ్మ, శార, ఎంపీడీఓ సాంబశివరావు, వైఎస్సార్ కేపీ అధికారులు లక్ష్మిరెడ్డి, కృపమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా అందజేత

త్రిపురాంతకం మండలంలో 601 గ్రూపులకు 3.12 కోట్ల రూపాయలను అందజేసినట్లు అధికారులు తెలిపారు. నాలుగుసార్లు ఇంతే మొత్తంలో ఏటా ఆసరాగా గ్రూపులకు నగదు జమ చేశామని తెలిపారు. మహిళా గ్రూపులకు ఇన్‌చార్జి చంద్రశేఖర్ ద్వారా అధికారులు అందజేశారు. ఈసందర్భంగా చంద్రశేఖర్‌ను మహిళలు పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు.



త్రిపురాంతకం ఆసరా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న చంద్రశేఖర్

మినీలారీ ఢీకొని వ్యక్తి మృతి



మృతిచెందిన ఖాదర్‌వలి

గిద్దలూరు రూరల్: మినీ లారీ ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో శనివారం జరిగింది. పొగాకు బేళ్ల లోడుతో నంద్యాల నుంచి కంభం వైపు వెళ్తున్న మినీ లారీ.. బైక్‌పై ముందు వెళ్తున్న ఇటుకల వ్యాపారి ఖాదర్‌వలి (55)ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఖాదర్‌వలికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా వైద్యశాలకు అతన్ని తరలిస్తుండగా మృతి చెందాడు. స్థానిక సీఐ వై.వి.సోమయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

క్విస్ ఫెస్ట్‌లో బిట్స్ విద్యార్థుల ప్రతిభ

పొదిలి: ఒంగోలు క్విజ్ కళాశాలలో జరిగిన క్విస్ ఫెస్ట్ 2024కు సంబంధించి స్థానిక బిట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. 7,8,9 తేదీల్లో జరిగిన పలు రకాల పోటీల్లో విద్యార్థులు విజేతలుగా నిలిచారు. క్యారమ్స్‌లో కె.కిషోర్ ప్రథమ స్థానం, పోస్టర్ ప్రజెంటేషన్‌లో కళ్యాణి, సుస్మితలు ద్వితీయ స్థానం పొందారు. విజేతలకు కళాశాల అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్, ఫార్మసీ ప్రిన్సిపాల్ నారపుశెట్టి నాయుడు, బీఈడీ ప్రిన్సిపల్ తోట శ్రీనివాసులు, ఎస్.దిబ్బారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.



విజేతలతో శ్రీనివాస్, విజయలక్ష్మి

క్లుప్తంగా

ఘనంగా నెప్పల సుబ్బారాయుడు జన్మదిన వేడుకలు

నాగులుప్పలపాడు: విద్యాదాత, పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఎన్ఆర్ఐ నెప్పల సుబ్బారాయుడు జన్మదిన వేడుకలను శనివారం మండలంలోని నెప్పల సుబ్బారాయుడు ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉప్పుటూరి రాజశేఖర్, నెప్పల కృష్ణమూర్తి, ప్రభుదాసు పాల్గొన్నారు.

14న మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 14వ తేదీ నాగులుప్పలపాడులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో పాటు ఆయా శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

బాధ్యతలు స్వీకరించిన ఒంగోలు తహసీల్దార్



సుజన్‌కుమార్‌ను అభినందిస్తున్న కార్యాలయ సిబ్బంది

ఒంగోలు అర్బన్: ఒంగోలు తహసీల్దార్‌గా ఎం.సుజన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన తహసీల్దార్ల బదిలీల్లో నాగులుప్పలపాడు మండలం నుంచి ఒంగోలు బదిలీ అయ్యారు. డీటీ ఫిరోజ్, శ్రీనివాసరావు, వీఆర్‌ఓలు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఘంటసాలకు ఘనంగా నివాళులు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మాధవరావు

చీమకుర్తి: సినీ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా అభయ కళారాధన సంస్థ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో శనివారం శ్రీవిద్యానికేతన్ హైస్కూల్లో ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మాధవరావు, కరస్పాండెంట్ పీ రవీంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌కు గురుకుల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సలాం ఖాన్

యర్రగొండపాలెం: స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం కలిగింది. ఆర్.శివకుమార్ నాయక్, బి.రామస్వామి నాయక్, బి.తేజా నాయక్ అండర్ 16 విభాగంలో అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ నెల 16, 17, 18 తేదీల్లో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వారి కోచ్ డి.రాజు నాయక్ శనివారం తెలిపారు. జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పి.సలాం ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ దయాకర్, పీడీ బ్రహ్మనాయక్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం సీజ్

దర్శి (కురిచేడు): అక్రమంగా పల్నాడు జిల్లాకు రేషన్ బియ్యం తరలిస్తున్నారని ప్రకాశం జిల్లా విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఏఎస్పీ బి.భవాని శ్రీహర్షకు అందిన సమాచారం మేరకు అధికారులు రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని శనివారం సీజ్ చేశారు. ఏఎస్పీ భవాని శ్రీహర్ష ఆదేశాల మేరకు అధికారులు మండలంలోని కొత్తరెడ్డిపాలెం పోలేరమ్మ గుడి వద్ద టాటా ఇంట్రా వాహనంలో తరలిస్తున్న 81 బస్తాల బియ్యం, వాహనాన్ని సీజ్ చేశారు. తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. తనిఖీల్లో సివిల్ సప్లయి ఈడీటీ అశోక్‌కుమార్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు సీఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కరవదిలో అభివృద్ధి పనులు ప్రారంభం

ఒంగోలు రూరల్: పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు వేగంగా పూర్తిచేయనున్నట్లు కరవది కార్యదర్శి శ్రీనివాస్, వేమా శ్రీలక్ష్మి, సర్పంచ్ డి.కోటేశ్వరరావు శనివారం ఉదయం మీడియాకు తెలిపారు. ప్రస్తుతం చేజర్ల నుంచి కరవది పీహెచ్‌సీ భవనం వరకు చీమకుర్తి డస్టుతో ఎత్తు పెంచే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. డోజర్, జేసీబీ సాయంతో చదును చేసి రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో పూర్తిగా లోతట్టు ప్రాంతంలో ఉన్న పీహెచ్‌సీ భవన నిర్మాణాల వద్ద భారీ వర్షాలు, గుండ్లకమ్మ వరద సంభవించినప్పుడు మోకాటి లోతుకుపైగా నీరు నిల్వ ఉంటుందని, దీనిని అధిగమించేందుకు తక్షణం పీహెచ్‌సీ పునాదుల స్థాయిలో 3 అడుగుల చీమకుర్తి డస్టు, 2 అడుగుల మట్టితో నింపనున్నట్లు వారు తెలిపారు. అలాగే పీహెచ్‌సీ లోపల సమావేశం నిర్వహించుకునేందుకు భవనం మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశంలో ఆస్‌బెస్టాస్ రేకులతో సమావేశ మందిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో అవసరం ఉన్న చోట సీసీ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయనున్నట్లు తెలిపారు. స్టేషన్ రోడ్డు నుంచి ఆంజనేయస్వామి బొమ్మ వరకు రైల్వే వారి తాకిడికి ఛిద్రమైపోయిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ నుంచి వచ్చిన తాగునీరు కొంత అపరిశుభ్రంగా ఉందని ఫిర్యాదులు అందాయన్నారు. పంచాయతీ సిబ్బంది ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద నుంచి నీటిని సేకరించి పంచాయతీ వాటర్ లైన్‌మేన్ ఉబ్బతోటి నాగేశ్వరరావుతో నీటి శాంపిల్స్‌ను పరీక్షకు పంపారని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని నూతనంగా నిర్మించేందుకు ప్రతిపాదనలను జిల్లా పంచాయతీ అధికారికి సోమవారం సమర్పిస్తున్నామని తెలిపారు. పీహెచ్‌సీ సమీపంలో కూరగాయల మార్కెట్‌గా ఉన్న గదులను ఖాళీ చేయించి షాపుల వారికి అద్దెకిస్తామని, ఉలిచి రోడ్డులో దిష్టిబొమ్మలా ఉన్న మహిళా మండలి భవనాన్ని ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగించుకునేందుకు డీఆర్‌డీఏ శాఖ వారిని సోమవారం కోరనున్నామని మీడియాకు వివరించారు.



కరవది నూతన పీహెచ్‌సీ



కరవది పీహెచ్‌సీకి నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు

పీవీకి భారతరత్నపై బ్రాహ్మణ సంఘాల హర్షం

ఒంగోలు మెట్రో: మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడంపై పలు బ్రాహ్మణ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రంగారాయుడు చెరువు వద్ద గల శుభప్రదం కమ్యూనిటీ భవనంలో ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పీవీ చిత్రపటానికి నివాళులర్పించారు. సమితి అధ్యక్షుడు సీవీఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి అపర చాణిక్యుడిగా పేరు సాధించి ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందన్నారు. అటువంటి వ్యక్తికి భారతరత్న ప్రకటించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ శాండిల్య, 28వ డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకుడు నీలం రాజు రాఘవ, బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షుడు మహంకాళి శేషయ్య, కార్యదర్శి గంజాం రంగనాథ్, సహాయ కార్యదర్శి భీమశంకర శాస్త్రి, కార్యవర్గ సభ్యులు మద్దులూరి హరి, మైనంపాటి సాయి, పూర్ణచంద్రరావు, ప్రసన్న పంతులు, ఉప్పుగుడూరు శ్రీనివాసరావు, మోటుపల్లి వేణుగోపాల్, ముక్తినూతలపాటి వాసు, తదితరులు పాల్గొన్నారు.



పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు

బ్రాహ్మణ సంక్షేమ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో...

పీవీకి భారతరత్న ప్రకటించడంపై బ్రాహ్మణ సంక్షేమ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మంగమూరు రోడ్డు గాంధీనగర్ మూడో లైనులో శ్రీ సీతారామ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ట్రస్ట్ అడ్మినిస్ట్రేషన్ శివదేవుని మురళీధర్‌శర్మ, ట్రస్ట్ కోశాధికారి లంకా ప్రసన్నకుమార్‌శర్మ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. పీవీ ఆశయాలు కొనసాగిస్తామని ప్రమాణం చేశారు.

ఆసక్తిగా సాగిన జాతీయ సదస్సు

ఒంగోలు సెంట్రల్: ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్లేస్ నేమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలో శనివారం రెండో రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. 20 పరిశోధన పత్రాలు సమర్పించారు. అందులో పాండిచ్చేరి చరిత్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రారెడ్డి, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి 15వ శతాబ్దిలో మంగలి వారు ఉపయోగించిన సాధనాలు శాసనాలలో ఎలా వర్ణించబడ్డాయో వివరించారు. డాక్టర్ రమేష్‌చంద్ర ప్రకాశం జిల్లా చందవరంలో 9వ శతాబ్ది నాటి తొలి రాతి శాసనం గురించి తెలిపారు. హైదరాబాద్ భావన్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జై కిసాన్ దశ బంధ వ్యవస్థ వ్యవసాయంపై మంచి పరిశోధన పత్రం సమర్పించారు. అర్కియాలజీ సర్వే సూపరింటెండెంట్ ఏసుబాబు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చందలూరులో రెండు కొత్త శాసనాలు వెలికితీసి వెలుగులోకి తెచ్చారు. తెలుగు యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.ఎ.శ్రీనివాస్ వకాటుకుల పరిపాలన – ఉత్తర తెలంగాణ పత్రం సమర్పించారు.



ప్రశంసపత్రం అందిస్తున్న నిర్వాహకులు

ఆత్రేయ యాగిని పోస్టల్ స్టాంప్స్‌పై శాసనాలు అనే నూతన అంశాన్ని వివరించారు. డాక్టర్ రవిశంకర్ ఆలయ శాసనాలలో పండుగలపై పరిశోధన పత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని విధుల పేర్లపై అంబేడ్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాజుల దయాకర్ నూతన విషయాలను వెలుగులోనికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో కొండా శ్రీనివాస్, సూర్యకుమార్, సోమశేఖర్, డాక్టర్ రాజమోహన్, సదస్సు కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కేవీ రమేష్ మెమోరియల్ లెక్చరర్ ప్రొఫెసర్ రాజశేఖర్ ఉపన్యాసం చేశారు.

రక్తదానం చేసిన ఆర్టీసీ ఉద్యోగులు

ఒంగోలు: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఒంగోలు ఆర్టీసీ డిపో గ్యారేజీలో జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి బి.సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ ఒంగోలు రీజియన్ పరిధిలోని 5 డిపోల నుంచి సుమారు 30 మంది సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. కనిగిరి నుంచి 7, ఒంగోలు 6, గిద్దలూరు 4, మార్కాపురం 2, పొదిలి 9, జిల్లా ప్రజారవాణాశాఖ కార్యాలయం నుంచి ఇద్దరు చొప్పున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు డిపో మేనేజర్ డి.శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ పి.ఫాతిమా, రిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

యువతి వివాహ ఖర్చులకు ఆర్థికసాయం

ఒంగోలు అర్బన్: స్థానిక మరాఠిపాలేనికి చెందిన షేక్ షామీనా కుమార్తె నోహిరా వివాహ ఖర్చుల కోసం సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చైర్మన్ షాహనాజ్ రూ.20 వేల ఆర్థికసాయాన్ని శనివారం ట్రస్టు కార్యాలయం వద్ద అందజేశారు. నోహిరా తండ్రి అనారోగ్యంతో చనిపోయారు. తల్లి రిమ్స్‌లో ఆయాగా పనిచేస్తోంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు ట్రస్టు దృష్టి రాగా, వెంటనే ప్రవాస భారతీయుడు తాటిమల్ల నాగుదయ్ కిరణ్ సహకారంతో ఆర్థికసాయం అందించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మారెళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న అవార్డు గ్రహీతలకు నివాళులు

ఒంగోలు సెంట్రల్: భారతరత్న అవార్డు గ్రహీతలైన మాజీ ప్రధానులు చౌదరి చరణ్‌సింగ్, పీవీ నరసింహారావు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు ఆచార్య ఎన్‌జీ రంగా సంస్థ, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య ఎన్‌జీ రంగా కిసాన్ సంస్థ అధ్యక్షుడు ఆళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఎన్‌జీ రంగాభవన్‌లో సమావేశం నిర్వహించారు. దేశానికి, వ్యవసాయ రంగానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు వారు చేసిన సేవలను వక్తలు కొనియాడి నివాళులర్పించారు. చుండూరి రంగారావు, చెంచు శేషయ్య, వెంకటేశ్వర్లు, నాగినేని అవనీంద్ర ప్రసాద్, ధూళిపాళ్ల వీరనారాయణ సందేశమిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా సుదీర్ఘ దేశ సేవలు అందించిన ఆచార్య ఎన్‌జీ రంగాకు, ప్రముఖ సినీనటుడిగా, ఏపీ ముఖ్యమంత్రిగా సేవలు అందించిన ఎన్‌టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఎన్‌జీ రంగా, రైతు సంఘ నాయకులు నాదెండ్ల చంద్రశేఖరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సాంబశివరావు, వెంకట క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎన్‌జీ రంగా సంస్థ, రైతు సంఘ నాయకులు

డాక్టర్ ప్రసాదరావు సతీమణి మృతి

ఒంగోలు టౌన్: ప్రముఖ సీనియర్ వైద్యుడు రావిపాటి ప్రసాదరావు సతీమణి రావిపాటి సుశీల శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నెల్లూరు బస్టాండులోని ప్రసాద్ హాస్పిటల్ ఆవరణలో గల గృహం నుంచి అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు. సుశీలకు ముగ్గురు కుమారులు, ఒక కూతురు కాగా, పెద్దకుమారుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా సేవలందించి ఉన్నారు. సుశీల మృతి పట్ల ఐఎంఏ సంతాపం ప్రకటించింది. నగరానికి చెందిన పలువురు వైద్యులు డాక్టర్ ప్రసాదరావు, జయశేఖర్‌లను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



రావిపాటి సుశీల (ఫైల్)

భక్తిశ్రద్ధలతో శ్రీచక్ర నవావరణ అర్చన

ఒంగోలు మెట్రో: వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి నిజరూప దర్శనం, ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు అమలనాథునివారివీధిలో కొలువై ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో తదియారాధన సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు వాసవీ కన్యకాపరమేశ్వరి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. 8 గంటలకు విజయవాడ వాస్తవ్యుడు, వేదపండితుడు అంబటిపూడి మారుతీప్రసాద్‌శర్మచే శ్రీ చక్ర నవావరణ అర్చన, సువాసిని పూజ, కుమారి పూజ నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు మహిళా భక్తులు చండీ పారాయణ చేశారు. స్థానిక మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ వాసవీ కోలాట భజన మండలి వారిచే కోలాటం, గుడి ఉత్సవం ఘనంగా జరిగింది. రాత్రి ఎనిమిది గంటలకు నవ హారతులతో అమ్మవారికి నీరాజనాలు సమర్పించారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సీఐ

చీమకుర్తి: ఎన్నికలు రానున్న సందర్భంగా చీమకుర్తి సీఐ దుర్గాప్రసాద్ శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. నాయుడుపాలెం, బండ్లమూడి, పల్లామల్లి, ఎర్రగుడిపాడు, తొర్రగుడిపాడు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను, వాటి పరిసరాలను పరిశీలించారు. సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పడే వివాదాల గురించి స్థానికులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లను అడిగి తెలుసుకున్నారు.



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న సీఐ దుర్గాప్రసాద్

బాధ్యతలు స్వీకరించిన నాగులుప్పలపాడు తహసీల్దార్

నాగులుప్పలపాడు: సాధారణ ఎన్నికల్లో భాగంగా నాగులుప్పలపాడు మండలానికి బదిలీపై వచ్చిన ఏ శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా నుంచి బదిలీపై వచ్చిన శ్రీనివాసరావుకు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయ పనితీరుపై సిబ్బందితో తహసీల్దార్ సమీక్ష నిర్వహించారు.



తహసీల్దార్‌కు అభినందనలు తెలియజేస్తున్న సిబ్బంది

ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం శ్రేయస్కరం

దర్శి (కురిచేడు): గర్భిణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవం శ్రేయస్కరమని మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేఖ సూచించారు. ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం 32 మంది మహిళలకు 15 రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. సుగర్, బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్ పరీక్షలు, బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, మూత్ర పరీక్ష, ఎల్ఎఫ్‌టీ పరీక్ష, ఆర్ఎఫ్‌టీ పరీక్షలు చేశారు. రక్తహీనత ఉన్న గర్భిణులకు ఐరన్ సూక్రోజ్ ఇంజెక్షన్ ఇచ్చారు. ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం జరిగితే తల్లీబిడ్డను క్షేమంగా కాపాడగలమన్నారు. సీహెచ్ఓ దయమని, ల్యాబ్ టెక్నీషియన్ వసంత కుమార్, సుభాషిణి, హెచ్ఈఓ శ్రీనివాసరావు, హెచ్‌వీ రత్తమ్మ, స్టాఫ్‌నర్సు పుల్లరావు, ఉషారాణి, సుభాషిణి పాల్గొన్నారు.

ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు

ఒంగోలు రూరల్: కరవది జెడ్పీ హైస్కూల్ మాజీ హెచ్ఎం దివంగత హనుమంతరావు మెమోరియల్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించేందుకు ఆయన వద్ద చదువుకున్న, ఆయన వద్ద వాలీబాల్ నేర్చుకున్న పూర్వ విద్యార్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం కరవది జెడ్పీ హైస్కూల్లో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి అధ్యక్షునిగా రాష్ట్రస్థాయి వాలీబాల్ పూర్వ క్రీడాకారుడు ఆర్.ఎం.పి.పి.కుమార్ వ్యవహరించారు. వివిధ స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. హనుమంతరావు క్రమశిక్షణకు మారుపేరని, ఆయన వలనే ఆనాడు వాలీబాల్ టోర్నమెంట్లలో పతకాలు సాధించామని గుర్తుచేసుకున్నారు. ప్రతి సంవత్సరం విజయవంతంగా ఇన్విటేషన్ టోర్నమెంట్ జరపాలని, వాలీబాల్ అసోసియేషన్ అనుమతితో పాటు ఈ పోటీలను స్పాన్సర్ చేస్తున్న వారికి మెమొంటోలు అందజేయాలని, పూర్వ క్రీడాకారులకు సన్మానం చేయాలని, ఎర్రమట్టితో కూడిన వాలీబాల్ కోర్టు ఫెన్సింగ్, తదితర ఏర్పాట్లు చేయాలని, క్రీడాకారులకు అన్ని వసతులతో పాటు ఇద్దరు సభ్యులు జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలని తీర్మానించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు తాటిపర్తి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరవది సమీపంలో ఉన్న తన గెస్ట్‌హౌస్‌లో క్రీడాకారులకు, సిబ్బందికి వసతి, భోజనం, ఇతర సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు ఎర్రం ఆంజనేయులు, కొద్రగుంట శేషు, హైస్కూలు పీడీ ప్రసాద్, పూర్వ సర్పంచ్ కరవది సుబ్బారావు, ప్రస్తుత సర్పంచ్ డి.కోటేశ్వరరావు, దేవరపల్లి మధుబాబు, సొసైటీ చైర్మన్ వాకా కృష్ణారెడ్డి, శిరిగిరి రంగారావు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. శిరిగిరి అంజయ్య మాట్లాడుతూ వెంటనే 80 శాతం నిధులు సిద్ధంగా ఉండాలని తెలియజేయగా, తాను 700 మందికి భోజన వసతి, బస్సు సౌకర్యం కల్పిస్తామని తాటిపర్తి సుబ్బారెడ్డి అన్నారు. పారిశ్రామికవేత్త గుట్లపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో పనులు చేయాలని, మరో 10 రోజుల్లో మరో మీటింగ్ నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన బాధ్యతలు తనపై వేసుకుంటానని ప్రకాశం క్రీడా పరిషత్ నిర్వహిస్తున్న శిరిగిరి రంగారావు తెలుపగా, అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తానని వాకా కృష్ణారెడ్డి తెలిపారు. మార్చి 8, 9, 10 తేదీల్లో సాయంత్రం 4 గంటల నుంచి 10 గంటల వరకు టోర్నమెంట్ నిర్వహించేందుకు నిర్ణయించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ ప్రతినిధులు

రంగభూమి కళాకారులచే హరిశ్చంద్ర నాటకం

ఒంగోలు మెట్రో: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెలా రెండో శనివారం నిర్వహించే సాంస్కృతిక కళా ప్రదర్శనలో భాగంగా ఎన్టీఆర్ కళాక్షేత్రంలో సాయంత్రం ఆరు గంటల నుంచి ఆలిండియా కళారంగం పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి వారిచే సినీ సంగీత విభావరి నిర్వహించారు. దడిగే రామయ్య వారిచే హరిశ్చంద్ర కాటిసీను ఏకపాత్ర నటన ప్రేక్షకులను విశేషంగా అలరించింది. సభాధ్యక్షునిగా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించగా, ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆలిండియా కళా రంగం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, ప్రముఖ సిద్ధాంతి గొట్టిముక్కల శివప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ నెలలో మరణించిన కళాకారులను స్మరించుకునే కార్యక్రమంలో భాగంగా సినీ గాయకులు ఘంటసాల, షణ్ముఖి ఆంజనేయరాజు (పౌరాణిక నటులు), షేక్ నాజర్ (బుర్రకథ విద్వాంసులు), జిల్లా అవతరణ దినోత్సవం గురించి డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, ఓరుగంటి ప్రసాదు, జి.వెంకట రామయ్య, కనమాల రాఘవులు ప్రసంగించారు. అందరూ ఆడవాళ్లే నటించిన హాస్యవల్లరి కామెడీ షో, దొంగను ముంచిన దొంగ ఆద్యంతం ప్రేక్షకులను నవ్వించాయి.



హాస్యవల్లరి కామెడీ షో ప్రదర్శిస్తున్న నటీనటులు

560 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు పూర్తి

కొత్తపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మండలంలో శరవేగంగా జరుగుతోంది. పగలు సర్వర్ రాకపోతే రాత్రులు సైతం రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. మండలంలోని అల్లూరు, కొత్తపట్నం, గాదెపాలెం, ఆలూరు, మోటుమాల, గమళ్లపాలెం, ఈతముక్కల గ్రామంలో జగనన్న లే అవుట్లలో 945 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఇంకా 600 మంది వరకు అర్హులు ఉన్నారు. వారికి భూమి కొనుగోలు చేసి పట్టాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే ఇచ్చిన 945 పట్టాల్లో ఇప్పటి వరకు 560 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ పగలు సర్వర్ సరిగా రానందున ఆయా సచివాలయాల్లో రాత్రి సమయంలో 9 గంటల వరకు ఉండి రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. చాలా మంది దూర ప్రాంతాలకు పనుల నిమిత్తం వెళ్లి అందుబాటులో లేరని తెలిపారు. వారి బంధువుల నుంచి సమాచారం అందించామని, రెండు రోజుల్లో నూరు శాతం రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే వారు మీకు దగ్గరలో ఉండే గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి చేయించుకోవాలని సూచించారు. ఇంటి స్థలం పట్టా, ఆధార్ కార్డు తీసుకుని సచివాలయం దగ్గరకు వెళ్లాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మీ ఇంటి స్థలానికి మార్కెట్ ధర పెరుగుతుందన్నారు. బ్యాంకులో, ప్రైవేటు వ్యక్తుల దగ్గర తనఖా పెట్టుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని జగనన్న ఇళ్ల పట్టాదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరవది–1 వెల్ఫేర్ అసిస్టెంట్ మృతి

ఒంగోలు రూరల్: కరవది సచివాలయం–1లో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కాంతారావు శనివారం ఉదయం 10 గంటలకు అనారోగ్యంతో మృతి చెందినట్లు కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, కాలేజీ లెక్చరర్‌గా గతంలో విధులు నిర్వర్తించిన వ్యక్తి, రెండు సచివాలయాల సిబ్బందికి తలలో నాలుకలా ఉండే కాంతారావు మృతి చెందడం తీరని లోటని కార్యదర్శి శ్రీనివాస్, వేమా శ్రీలక్ష్మి అన్నారు. కాంతారావు మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నిన్నామొన్నటి వరకు కులగణన సర్వేలో చురుగ్గా పాల్గొన్న కాంతారావు మృతి బాధాకరమని ఒంగోలు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం గోపీనాథ్, ఏపీవో దుర్గావెంకట్రావు, పీఆర్ ఏఈ శేషగిరి, వీఆర్‌వోలు శ్రీనివాస్‌మూర్తి, జగదీష్‌బాబు, ఒంగోలు ఏవో కిషోర్‌బాబు, ఆర్ఐ, ఏఆర్ఐ, అన్ని గ్రామాల సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, ఎంపీపీ మల్లికార్జునరెడ్డి ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, కోమలి, సర్పంచులు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణి, ఎంఈవో కిషోర్‌బాబు అన్నారు. కాంతారావు భార్య పోతవరంలో వీఆర్‌వోగా పనిచేస్తుండగా, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రభుత్వాన్ని కోరారు.



కాంతారావు (ఫైల్ ఫొటో)

స్థానికం

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు** [illegible] "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" [illegible] **బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి** [illegible] **మొత్తము** + వడ్డీ & ఇతర ఖర్చులతో [illegible] తేది. 28.02.2024 [illegible]

దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ షాహిర్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9533435678

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ శ్రీ అంజనేపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, దర్శి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రటరీ మరియు కరస్పాండెంట్, శ్రీ ఇష్టలమూడి చెన్నారెడ్డి, [illegible] దర్శి. 2. శ్రీ ఇష్టలమూడి చెన్నారెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి - సెక్రటరీ & కరస్పాండెంట్ [illegible] 3. శ్రీ మూలే గోపాల్ రెడ్డి, తండ్రి : [illegible] 14-215/1, అద్దంకి రోడ్, [illegible] దర్శి-523247. 4. శ్రీ ఇష్టలమూడి రాజారామిరెడ్డి, [illegible] 14-185, [illegible] అద్దంకి రోడ్, దర్శి. 5. శ్రీ ఇష్టలమూడి బ్రహ్మారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, [illegible] అద్దంకి రోడ్, దర్శి. 6. శ్రీమతి ఇష్టలమూడి రమణమ్మ, భర్త : ఇ.బ్రహ్మారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, [illegible] 7. శ్రీమతి మూలే శ్యామల, భర్త : మూలే గోపాల్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-215/1, [illegible] దర్శి-523247. 8. శ్రీమతి ఇష్టలమూడి [illegible] ఎగ్జిక్యూటివ్ మెంబర్, [illegible] దర్శి-523247. 9. శ్రీ ఇష్టలమూడి చెన్నారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు - ఎగ్జిక్యూటివ్ మెంబర్, [illegible] దర్శి-523247. 10. శ్రీమతి [illegible] - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, [illegible] అద్దంకి రోడ్, [illegible]

బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.8,81,11,580/- [illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వు ధర : రూ.4,40,10,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.44,01,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,41,000/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.43,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.43,000/-

ఆస్తి నెం.3 : [illegible]

రిజర్వు ధర : రూ.36,45,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,64,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

ఆస్తి నెం.4 : [illegible]

రిజర్వు ధర : రూ.39,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,93,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

[illegible]

రిజర్వు ధర : రూ.96,57,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,65,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.97,000/-

[illegible]

రిజర్వు ధర : రూ.64,64,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.6,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.65,000/-

ఆస్తి నెం.6 : [illegible]

రిజర్వు ధర : రూ.39,88,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,98,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

[illegible]

రిజర్వు ధర : రూ.84,89,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,48,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.85,000/-

3) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]

బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.1,54,92,126/- [illegible]

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఐటమ్ నెం.1 : [illegible]

ఐటమ్ నెం.2 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈగిల్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.433 సెమీ-అర్బన్ [illegible] ఖాళీ స్థలము [illegible] ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాల్‌రెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. [illegible] తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.438 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.434 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.432 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.3 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈగిల్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.434 సెమీ-అర్బన్ [illegible] ఖాళీ స్థలము [illegible] ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాల్‌రెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. [illegible] తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.437 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.436 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు. పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు. ఉత్తరం : ప్లాటు నెం.433 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

[illegible]

ఐటమ్ నెం.7 : [illegible] ట్రైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినవి. హద్దులు: తూర్పు: 40 అ॥ల రోడ్డు-ఈ వైపు 36.2 అ॥, దక్షిణం: ప్లాట్ నెం.437 యొక్క స్థలం - ఈ వైపు 97.6 అ॥, పడమర: ప్లాట్ నెం.133 యొక్క స్థలం - ఈ వైపు 33 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం.439 యొక్క స్థలం - ఈ వైపు 93.9 అ॥.

ఐటమ్ నెం.8: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈగిల్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.439లో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చ॥గ॥ల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క ట్రైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినవి. హద్దులు: తూర్పు: 40 అ॥ల రోడ్డు-ఈ వైపు 36.9 అ॥, దక్షిణం: ప్లాట్ నెం.438 యొక్క స్థలం - ఈ వైపు 93.9 అ॥, పడమర: ప్లాట్ నెం.132 యొక్క స్థలం - ఈ వైపు 33 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం.440 యొక్క స్థలం - ఈ వైపు 80.1 అ॥.

రిజర్వు ధర : రూ.80,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,08,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.81,000/-

కోర్టు స్ట్రీట్ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. శ్రీనివాస రావు | సంప్రదించవలసిన ఫోన్ నెం. 9494346101

4) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ కాజా పవన్ కుమార్, తండ్రి. బాల శంకరరావు, డి.నెం.37-1-409/42, కొత్త డి.నెం.26-43-142, ఫ్లాట్ నెం.302, [illegible] ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. 2) శ్రీ కాజా శ్రీ అధిలక్ష్మి ప్రసన్న, భర్త. పవన్ కుమార్, డి.నెం.37-1-409/42, కొత్త డి.నెం.26-43-142, ఫ్లాట్ నెం.302, [illegible] ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, భాగ్యనగర్, 4వ లైను, 6వ క్రాస్ రోడ్, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.
సహ-హామీదారులు : శ్రీ నాగం సత్యనారాయణ, తండ్రి. బ్రహ్మానందం, డి.నెం.34-1-34, ఏనుగు చెట్టు దగ్గర, [illegible] నాగయ్య వీధి, ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : తేది. 31.03.2023 నాటికి రూ.25,66,026.35 పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల అరవై ఆరు వేల ఇరవై ఆరు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, 6వ క్రాస్ రోడ్డు, భాగ్యనగర్, 4వ లేన్, డి.నెం.37-1-409/12ఎ దగ్గర, బ్లాక్ నెం.3, వార్డు నెం.6, సర్వే నెం.7, [illegible] గ్రామం వద్ద గల మొత్తం విస్తీర్ణం 435.55 చ॥గ॥లలోని 43.50 చ॥గ॥లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న "[illegible] ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.302 శ్రీ కాజా పవన్ కుమార్ గారికి చెందినది. మొత్తము స్థలం హద్దులు : తూర్పు : [illegible] ఆస్తి-56 అ॥లు, దక్షిణం : [illegible] గారి ఆస్తి-70 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్-56 అ॥లు, ఉత్తరం : [illegible] గారి ఆస్తి-70 అ॥లు. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.32,82,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,29,000/- | బిడ్ పెంపుదల : రూ.33,000/-

కందుకూరు-1 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ సుమిత్ మోహన్ ప్రసాద్ | సంప్రదించవలసిన ఫోన్ నెం. 8250853571

5) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ ఏవి శ్రీధర్ (ఋణగ్రహీత), తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్ట & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర., 2. శ్రీ ఏవి వెంకట శేషయ్య (సహ-ఋణగ్రహీత), తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్ట & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర., 3. శ్రీమతి ఏవి జయమ్మ (హామీదారుడు), భర్త: శ్రీధర్, డి.నెం.10-2-100, 10 వ వార్డు, ఆర్‌డిఓ ఆఫీస్ రోడ్డు, కందుకూరు (పట్ట & పోస్టు), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.,
బాకాయి మొత్తం : తేది: 08.01.2024 నాటికి రూ.3,94,379/- (అక్షరాలా మూడు లక్షల తొంభై నాలుగు వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఆం.ప్ర, ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ఆర్‌డిఓ ఆఫీసు రోడ్డు, డి.నెం.10-2-99 సమీపంలో, వార్డు నెం.10, బ్లాక్ నెం.2, సర్వే నెం.621/1 వద్ద మొత్తము ఫ్లాట్ నందలి 41.069 గదులు లేదా 328.552 చ॥గ॥ల విస్తీర్ణంలో, ప్రతి అంతస్తు 1146 చ॥అ॥లు ప్లింత్ ఏరియా కలిగి ఉన్న, గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తులతో ఉన్న నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీ ఏవి వెంకట శేషయ్య & ఏవి శ్రీధర్ గారికి చెందినవి.
హద్దులు : తూర్పు : [illegible] కోటయ్య గారి స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : సొంత ఆస్తి, దక్షిణం : మున్సిపల్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.71,23,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,12,300/- | బిడ్ పెంపుదల : రూ.72,000/-

మార్కాపూర్-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ మాచెర్ల శివకుమార్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం. 8553851234

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ వరలక్ష్మి ప్లేట్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధిసాల వెంకట వరప్రసాద్ గుప్త, సర్వే నెం.1174/2బి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఒంగోలు రోడ్డు, మార్కాపూర్, ప్రకాశం జిల్లా-523316. 2) శ్రీ గ్రంధిసాల వెంకట వరప్రసాద్ గుప్త, తండ్రి. రామ లక్ష్మయ్య, 10/331/బి, విజయలక్ష్మీ వీధి, మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316. 3) శ్రీమతి గ్రంధిసాల కళావతి, భర్త. వెంకట వర ప్రసాద్ గుప్త, 10/331/బి, విజయలక్ష్మీ వీధి, మార్కాపూర్, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523316.
బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.1,40,45,644/- (అక్షరాల ఒక కోటి నలభై లక్షల నలభై ఐదు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, మార్కాపూర్, [illegible] విజయలక్ష్మీ వీధి, డి.నెం.10-331బి, సర్వే నెం.326/12 వద్ద గల 144.58 చ॥గ॥లు విస్తీర్ణంలోని [illegible]

రిజర్వు ధర : రూ.72,23,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,22,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.73,000/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.32,37,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,23,700/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.33,000/-

ఆస్తి నెం.3 : [illegible]

రిజర్వు ధర : రూ.72,01,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.7,20,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.73,000/-

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.15,68,940/- (అక్షరాల పదిహేను లక్షల అరవై ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ప్రకాశం జిల్లా, మార్కాపూర్, [illegible] డోర్ నెం.1-203-ఎ-25 దగ్గర, సర్వే నెం.486/1 వద్ద గల మొత్తం 1577.80 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలంలోని 38.42 చ॥గ॥లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల [illegible] 1250.00 చ॥అ॥లలోని [illegible] అపార్ట్‌మెంట్, బి-బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్ నందు నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.103 తో ఉన్న శ్రీ కొనలం వెంకట రమణ రెడ్డి, తండ్రి. చిన్నా రెడ్డి గారికి చెందినది.
స్థలం యొక్క హద్దులు : ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : సర్వే నెం.486/2 లోని [illegible] గారి భూమి, దక్షిణం : సర్వే నెం.486/1 లోని [illegible] భూమి, పడమర : సర్వే నెం.486/1 లోని షేక్ మహమ్మద్ షరీఫ్ గారి భూమి. ఫ్లాట్ నెం.103 యొక్క హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్.

రిజర్వు ధర : రూ.15,15,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,51,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.16,000/-

కందుకూరు-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె గోపన్న | సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055833/7780606021

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ ఐత్రిని [illegible], ప్రొప్రయిటర్ : శ్రీమతి ఐత్రిని ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు, సర్వే నెం.234, [illegible] రోడ్డు, కందుకూరు, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి ఐత్రిని ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 3) శ్రీ ఐత్రిని అశోక్ బాబు, తండ్రి. వి. నరసింగరావు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 4) శ్రీ [illegible] కోటేశ్వర రావు, తండ్రి. బ్రహ్మయ్య, 1-121, [illegible] వారి పాలెం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది. 31.12.2023 నాటికి రూ.18,79,160/- (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట అరవై రూపాయలు మాత్రమే) వర్తించని వడ్డీ (ఏదైనా ఉంటే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్ మరియు ఖర్చులతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, అనంత సాగరం గ్రామం, సర్వే నెం.172, అసైన్‌మెంట్ నెం.176, [illegible]

రిజర్వు ధర : రూ.22,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

9) [illegible]

రిజర్వు ధర : రూ.7,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,000/-

10) [illegible]

రిజర్వు ధర : రూ.27,15,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,71,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.28,000/-

11) [illegible]

రిజర్వు ధర : రూ.7,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.70,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.7,000/-

12) [illegible]

రిజర్వు ధర : రూ.6,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.60,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.6,000/-

(మిగతా IIవ పేజీలో)

స్వేచ్ఛగా ఎదగనిద్దాం

- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం
- ముగిసిన పిల్లల పండుగ బాలోత్సవం



చిన్నారులు తయారు చేసిన మట్టి బొమ్మ

ఒంగోలు టౌన్: పిల్లలను చదువుల పేరుతో బంధించకుండా స్వేచ్ఛగా ఎదగనిద్దామని, అప్పుడు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి వస్తాయని శాసనమండలి మాజీ ఎమ్మెల్యే విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పీవీఆర్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన పిల్లల పండుగ ప్రకాశం బాలోత్సవం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు దేశానికి అత్యంత విలువైన సంపదలాంటి వారని, సరైన మార్గంలో వారిని ఎదగనిస్తే అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రశ్నించేతత్వం కలిగిన పిల్లలు భవిష్యత్తు రాణిస్తారని మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఏవీ పుల్లారావు చెప్పారు. మన విద్యావిధానంలో పెను మార్పులు రావాల్సిన అవసరం ఉందని అమరావతి బాలోత్సవాల నిర్వాహకులు డీవీ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రేడ్‌లు, ర్యాంకులు విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదని ఆనంద్ గ్రానైట్ అధినేత కోదండపాణి చెప్పారు. బాలోత్సవాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి ప్రోత్సహించాలని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాధిక సూచించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రకాశం బాలోత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది పిల్లలు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో అలరించారు. మట్టి బొమ్మలు చేసి ఔరా అనిపించారు. మాతృభాష తెలుగుతో పాటుగా ఇంగ్లిషు, ఉర్దూ భాషల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. పద్యభావాలను విడమర్చి చెప్పడం, అడిగిన వెంటనే ఇంగ్లిషు పదాలకు స్పెల్లింగులను చెప్పడంలో ఉపాధ్యాయుల మెప్పు పొందారు. జానపద, శాస్త్రీయ నృత్యాలతో కనువిందు చేశారు. రెట్టించిన ఉత్సాహంతో దేశభక్తి గీతాలు పాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, అబ్దుల్ హై, తిరుపతయ్య, నరసింహారావు, దామా శ్రీనివాసరావు, కేఎఫ్ బాబు, ఉమామహేశ్వరి, వినోద్, లక్ష్మీనారాయణ, యువీ రామరాజు పాల్గొన్నారు.



శాస్త్రీయ నృత్యం చేస్తున్న చిన్నారి



బాలోత్సవం ముగింపు సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాల సుబ్రహ్మణ్యం



ఉత్సాహంగా కోలాటం ఆడుతున్న విద్యార్థినులు



సాంస్కృతిక ప్రదర్శనలు తిలకిస్తున్న విద్యార్థినులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు

- శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాల చేరిక
- పార్టీ కండువాలు కప్పిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మద్దిపూడి): టీడీపీకి చెందిన శానంపూడి గ్రామానికి చెందిన 5 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పాకలలో జరిగిన కార్యక్రమంలో శానంపూడి ఎస్సీ కాలనీకి చెందిన తగరం తిరుపాలు, రావినూతల కొండయ్యతో పాటు 5 కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో టీడీపీ వారిని ఎమ్మెల్యే స్వామి టీడీపీలో చేర్చుకుంటూ వైఎస్సార్ సీపీ వారిని చేర్చుకున్నట్లు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలతో మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి శుక్రవారం శానంపూడి గ్రామం ఎస్సీ కాలనీ నుంచి 45 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని వాస్తవానికి వారిలో 5 కుటుంబాలు తప్ప మిగిలిన వారంతా టీడీపీ వారేనని ఆరోపించారు. మిగిలిన వైఎస్సార్ సీపీకి చెందిన 5 కుటుంబాల వారిని ప్రలోభపెట్టి పార్టీలోకి చేర్చుకుంటున్నారని తరువాత వారు తప్పు తెలుసుకుని వైఎస్సార్ సీపీలో చేరారని ఆయన వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైఎస్సార్ సీపీ బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, గోళ్లమూడి సుందరరామి రెడ్డి, మసనం వెంకట్రావు, సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, ఆదిపోగు కొండయ్య, మాదాల శంకర్, మాదాల నారాయణ, పంతగాని నరసింహారావు, ఆదిపోగు చిన్నా, రావినూతల అంకయ్య, ఎస్. బాలయ్య, బల్లికూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండ మండలం పాకలలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పిన మంత్రి ఆదిమూలపు సురేష్

నరశింహస్వామి ధర్మప్రచార శోభాయాత్ర

- శోభాయాత్ర ప్రారంభించిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): పాత సింగరాయకొండ శ్రీ వరాహలక్ష్మీ నరశింహస్వామి దేవస్థానంలో శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభివృద్ధి పనులు, గోశాల గురించి మంత్రి సురేష్‌కు ఆలయ కమిటీ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈవో పీ కృష్ణవేణి వివరించారు. శనివారం నుంచి 10 రోజుల పాటు గ్రామాల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరశింహస్వామి ధర్మ ప్రచార శోభాయాత్ర ప్రారంభం సందర్భంగా మంత్రి సురేష్ స్వామి వారి ఉత్సవ విగ్రహాల పల్లకి మోసి స్వయంగా శోభాయాత్ర రథంలో ఉత్సవ విగ్రహాలను ఉంచారు. తరువాత జెండా ఊపి శోభాయాత్ర ప్రారంభించారు. ఈఓ కృష్ణవేణి మాట్లాడుతూ 10 రోజుల పాటు ప్రతి గ్రామంలో శోభాయాత్ర జరుగుతుందని, సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌ను అర్చకులు ఆలయ సాంప్రదాయంతో ఆశీర్వచనాలు చేశారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, ఎంపీటీసీ ఝాన్సీ, ఆలయ కమిటీ సభ్యులు ఆదిపోగు మాలకొండయ్య, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మసనం వెంకట్రావు, మట్టా సుబ్బారావు, స్వాములు, చుక్కా కిరణ్‌కుమార్, హనుమంతరావు, సుదర్శి వెంకట్రావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వామి వారి శోభాయాత్ర రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

జగనన్నే మళ్లీ సీఎం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: జగనన్నే మళ్లీ సీఎం అని వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం మద్దిపాడు మండలంలోని మల్లవరం గ్రామంలో నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కోలేని చంద్రబాబు.. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి అమిత్ షా కాళ్లపై పడ్డారని విమర్శించారు. గతంలో బీజేపీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు కాళ్లు పట్టుకుని బతిమాలుకుంటున్నారని, ఎన్ని సీట్లు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. సొంతంగా పోటీ చేయలేని పరిస్థితి టీడీపీలో నెలకొందని ఎద్దేవా చేశారు. అయినా ప్రజలు ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. టీడీపీ మునిగిపోయే నావ అని, దానిలో ఉన్నవారు మేలుకుని బయటకు వెళ్లిపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని, లేకపోతే రాజకీయంగా సమాధి అవుతారని స్పష్టం చేశారు. గత ఎన్నికలలో కేవలం 23 సీట్లకు పరిమితమైన టీడీపీ.. రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా ఒక్క డిజిట్‌కు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటుంటే.. రాజకీయ ప్రత్యర్థులు బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా టీడీపీ భూస్థాపితం కావడం తథ్యమని ఆయన అన్నారు. ప్రజలు మంచి చేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటారని, ఎవరు మేలు చేస్తారో వారికి బాగా తెలుసని అన్నారు. మీ కుటుంబాలలో మేలు జరిగిందంటేనే నాకు ఓటు వేయండని అడిగిన దమ్మున్న ముఖ్యమంత్రి మన జగనన్న అన్నారు. ప్రజల సంక్షేమం కాంక్షించే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని నెలకొల్పుదామని మంత్రి మేరుగు పిలుపునిచ్చారు. తనను సంతనూతలపాడు ఇన్‌చార్జిగా నియమించారని, ఈ ప్రాంతానికి కొత్త కావడం వలన నాయకులు, ప్రజలతో పరిచయం చేసుకోవడానికి వచ్చానని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాను తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అన్నారు. ముందుగా మల్లవరం గ్రామం ఎస్సీకాలనీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, పూనాటి అప్పారావు, పిట్టల ఆంజనేయులు, కృష్ణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మూసా రావూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ నారా విజయలక్ష్మి ఎంపీటీసీలు పల్లకి పద్మకుమారి, పైనం ప్రభాకర్, సర్పంచ్‌లు రామాంజనేయులు, అన్వేష్, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, సింగయ్య, హరిబాబు, జయమ్మ, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మల్లవరంలో గ్రామస్తులు, నాయకులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

వాస్తవాలు దాచి..ప్రభుత్వంపై విషం చిమ్మి..

- ఉద్యోగం రాక ఆత్మహత్య అంటూ..
- మతిస్థిమితం లేని దివ్యాంగురాలి ఆత్మహత్యను ప్రభుత్వానికి ఆపాదించేలా ఈనాడు రాతలు

జరుగుమల్లి: పచ్చ పత్రిక ఈనాడు ఏ చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వానికి ఆపాదిస్తూ అసత్య కథనాలు వండి వార్చడం పరిపాటైంది. వాస్తవాలను కప్పిబుచ్చుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విషం చిమ్ముతూ వ్యతిరేక వార్తలను ప్రచురించడం నిత్యకృత్యంగా మారింది. అందుకు ప్రకాశం జిల్లాలో మతిస్థిమితం లేని ఓ యువతి శుక్రవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటే ఉద్యోగం రాలేదన్న వేదనతో ఆత్మహత్య చేసుకుందంటూ ప్రధాన సంచికలో వార్తను ప్రచురించడం నిదర్శనంగా నిలుస్తోంది. ఈనాడు వచ్చిన వార్తను చూసి ఆమె కుటుంబ సభ్యులు సైతం అవాక్కయ్యారు. ఈ విషయమై మృతురాలు పోకూరి కుసుమ (30) తండ్రి రామయ్య, ఆమె బాబాయి బ్రహ్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ''మా అమ్మాయికి నాలుగేళ్ల నుంచి మతిస్థిమితం బాగా లేదు. ఇప్పటికి నాలుగు సార్లు ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. గతంలో ఒకసారి సింగరాయకొండ రైల్వే స్టేషనులో ఆత్మహత్యా ప్రయత్నం చేయబోయింది. అక్కడ ఉన్న రైల్వే పోలీసులు స్పందించి మాకు సమాచారం ఇవ్వడంతో మేము వెళ్లి మా అమ్మాయిని తీసుకొచ్చాం. గతంలో ఒక సారి ఇంట్లో నుంచి 10 రోజులు ఎక్కడికో వెళ్లి తిరిగి వచ్చిందని కుసుమ బాబాయి బ్రహ్మయ్య తెలిపారు. కుసుమ మానసిక పరిస్థితి బాగా లేదని.. అంతే తప్ప మా అమ్మాయి ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకోలేదని కుసుమ తల్లిదండ్రులు తెలిపారు. ఉద్యోగం రాక మనస్థాపంతో ఆత్మహత్య జరిగింది కాదని.. మతిస్థిమితం సరిగా లేక ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. ప్రతి రోజు చర్చికి వెళ్తుందని.. ఈ రోజు కూడా చర్చికి వెళ్లిందనే అనుకున్నామని.. అందుకే పట్టించుకోలేదని కుసుమ తండ్రి రామయ్య తెలిపారు.



పోకూరి కుసుమ (30)

దేశానికే ఆదర్శంగా గ్రామ సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో రూ.1 కోటి విలువైన పనులకు ప్రారంభోత్సవాలు

తర్లుపాడు: గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మాగాంధీ ఆశయాలను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా సాధించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని తర్లుపాడులో రూ.2.06 కోట్లు, మీర్జపేటలో కోటి రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటరు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌ఓ ప్లాంట్లను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ఏ సమస్యనైనా పరిష్కరించేందుకు సచివాలయాలు కేరాఫ్ అడ్రస్‌లుగా మారాయన్నారు. అవినీతి రహిత పారదర్శక పాలన గ్రామ సచివాలయాల ద్వారా పేదలకు అందుతోందన్నారు. ఇంతటి అద్భుతమైన వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు సేవచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మీర్జపేట సచివాలయ భవనాల స్థలదాతలు కొండా చిన్నవెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సన్మానించి అభినందించారు. ముందుగా మీర్జపేట నాయకులు సర్పంచ్ మీరయ్య, రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతీ రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి, పార్టీ బీసీ నాయకులు శేషయ్య, సీనియర్ నాయకులు వెలుగొండారెడ్డి, కాశయ్య తదితరులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తర్లుపాడు చేరుకుని నూతన గ్రామ సచివాలయం, ఆర్‌ఓ ప్లాంటు, సీసీ రోడ్లు, ఓఆర్ఆర్ ట్యాంకు, ఆర్‌బీకే, నాయుడుపల్లిలోని సీసీరోడ్డును ప్రారంభించారు. స్థానిక నాయకులు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లెపోగు వరాలు, ఎంపీటీసీ అంకమ్మ, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, నాయకులు ఎబినేజర్, ప్రభాకర్, నాయుడుపల్లి నాయకులు గాలి పెద్ద వెంకటరెడ్డి, మండటి మల్లికార్జునరెడ్డి, భవనం మహేశ్వరరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ఇన్‌చార్జి ఎంపీడీవో, ఇన్‌చార్జి ఈఓఆర్‌డీ బాలకృష్ణ, పీఆర్ఏఈ శ్రీనివాసరెడ్డి, సచివాలయం ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తర్లుపాడులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ఆదర్శ ముఖ్యమంత్రి సీఎం జగన్

- మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్ద పీట
- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: మహిళల ఆర్థిక, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పొదుపు మహిళలకు నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధికి, సాధికారతకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పాదయాత్రలో ప్రజా సమస్యలు తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూర శాతం అమలు చేసి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ నిలిచారని కొనియాడారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించి, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన టీడీపీ నేత చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నాడని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఘాటుగా విమర్శించారు. టీడీపీ పాలనలో దోచుకో.. దాచుకో.. పంచుకో తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌లు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబువి అన్ని ఎన్నిక జిమ్మిక్కు మాటలని.. వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరలా సీఎం చేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు పాలనలో మహిళా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని తీవ్రంగా దుయ్యబట్టారు. మీకు, మీ కుటుంబానికి తన పాలనలో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయాలని కోరుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడే నన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి కనిగిరిలో దద్దాల నారాయణను ఆశీర్వదించి, జగనన్నను మరలా సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ మనమంతా సమష్టిగా పనిచేసి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మనలో ఒకడు.. అందరి వాడు అయిన డాక్టర్ దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు వైకేపీ ఏసీ కత్తి కళ్యాణ్, కమిషనర్ డానియల్ జోసఫ్, సిద్ధారెడ్డి, మెప్మా టీఎంసీ రఘు, నాయకులు కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, శ్రీహరిరెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ చేతుల మీదుగా వైఎస్సార్ ఆసరా పథకం నాలుగో విడత రుణమాఫీ చెక్కులను, పట్టణంలోని మెప్మా కింద 516 గ్రూపులకు రూ. 4.49 కోట్లు చెక్కులను, రూరల్ మండలంలోని వైకేపీ కింద 662 గ్రూపులకు రూ. 4.22 కోట్ల చెక్కులను అందజేశారు. తదనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో పొదుపు మహిళా గ్రూపుల సభ్యులు థ్యాంకు సీఎం సార్ అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెప్మా ఐబీ జి. కల్పన, ఎల్. హెచ్ఎస్ జయకుమార్, డీఆర్‌పీ జగదీష్, వైస్ చైర్మన్ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఆర్. మాణిక్యరావు, మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, దాసరి పద్మ, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, దేవరాజ్, పెన్నా ఏడుకొండలు, షఫీ, నక్కా రామకృష్ణ, జి. అబ్రహం లింకన్, మీరావలి, మన్సూర్, దాదిరెడ్డి మాలకొండా రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, మాలీ యాదవ్, పిల్లి లక్ష్మీనారయణ రెడ్డి, పి. కోటమ్మ, మూలే గోవిందారెడ్డి, నాగేంద్రారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరక్టర్లు, జేసీఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు